సంస్కరణ, సంస్కారము, సమాజికం ఇవన్నీ కూడను 'స'కారము నుండి 'సం' అనే అక్షరము నుండి ఉద్భవించినవి. సనాతనము, సంస్కరణ, సంస్కారము, అనే ఈ పదములు 'సం' అనే పదము లోపల సన అనే దానినుండి సంస్కారము ఏర్పడింది. సంస్కృతి అనగా నైతిక పరివర్తన ఆచార వ్యవహారములు, సాంప్రదాయములు, మనయొక్క మంచి నడత ఈ అన్నింటి యొక్క సమ్మిళిత స్వరూపమే సంస్కృతి.

భారతీయ సంస్కృతి అనేక విధములైన పవిత్రతలో కూడి వుంటున్నది. ఒక చిన్న ఉదాహరణము తీసుకోండి. భారతీయులను HINDUS అంటాము. HINDU అని ఈ ఐదు అక్షరములు భారతీయులకు పంచ ప్రాణములు. పంచ ప్రాణములే కాదు పంచకోశములు. పంచకోశములే కాదు పంచ భూతములు. ఇంతే కాదు పంచ తత్వములు మొట్టమొదటిది I. I అనగా Individual. అంటే వ్యక్తిత్వమును ప్రకటించేది. వ్యక్తిత్వము. N-Nationality. D-Divinity ఒక్కొక్క అక్షరములో ఎంతో అర్థము వుంటున్నాది. U-అనగా unity. ఒక్కొక్క అక్షరమునకు ఒక్కొక్క అర్థము వున్నది. ఇవన్నీ మనలో purity ని బోధించేవి. ఇక్కడ వ్యక్తిత్వమునుండి ప్రారంభమై unityలో అంత్యమై పోతున్నాది. అనగా ఈ రెండింటికిని మధ్యలో పల మన nationality వుంటున్నది. అనగా జాతీయత అని. ఈ జాతీయతతో పాటు దివ్యత్వము కూడను చేరి వుంటున్నాది. ఈ రెండింటి సంబంధ బాంధవ్యమే లేకపోతే ఇది హిందూ దేశమే కాదు. ఇతో ఈ అన్నింటికి మొట్టమొదట H వుంటున్నాది. స్వామి మరచిపోయినాడేమో అనుకున్నారు మీరు. H అనేది చాలా ప్రధానమైనది. H-Humanity. Humanityని మనము పెట్టుకున్నప్పుడే ఈ వ్యక్తిత్వమనేది బయలుదేరుతుంది. ఈ వ్యక్తిత్వమనేది పెట్టుకున్నప్పుడే మనకు ఒక జాతీయత అనేది మనలో అభివృద్ధి అవుతుంది. ఈ nationality తోబాటు divinity కూడా వుంటున్నది. ఈ నాల్గింటి యొక్క ఏకత్వమే unity పంచ అక్షరములు పంచ ప్రాణములు భారతీయులకు

విద్యార్థులారా! మొట్టమొదట మన వ్యక్తిత్వమునకు పూర్వము దేశము యొక్క దానిని దృష్టిలో పెట్టుకోవాలి. దీనిని దృష్టిలో పెట్టుకున్నప్పుడే Individuality వస్తుంది. కనుక దాని తరువాత ఒకటి తీసుకుంటే ఎంత పవిత్రమైన అర్థము కూడి వుంటున్నాది యోచన చేసుకోండి. కనుకనే భారతీయ సంస్కృతి అనగా మొట్టమొదట నైతిక ప్రవర్తన. దాని తరువాత ఆచార వ్యవహారములు

దాని తరువాత మనకు సాంప్రదాయములు. తదుపరి వ్యక్తి యొక్క నడత. ఈ నాలిగింటి ఏకత్వము చేతనే మన సంస్కృతి భారతదేశము యొక్క సంస్కృతిని కొంతవరకు చాటిన వారమవుతాము అన్నింటి యొక్క ఏకత్వమును మనము పొందాలి. కనుకనే మొట్టమొదలు unity తరువాత purity. That is divinity. ఈ purity యే divinity. కనుక purity divinity ప్రత్యేకము కాదు. కనుక భారతీయులు అని పేరు పెట్టుకొన్నంత మాత్రమున నేను భారతీయుడను నాదేశము భారతదేశము, నామతము భారత మతము అని మనము చెప్పుకుంటున్నామే దాని భారతీయుడంటే, భారత మతమంటే భారతీయ తత్వమంటే ఏమిటి అనది చక్కగా గుర్తించుకోటానికి ప్రయత్నించటం లేదు. ఇది నా మాతృదేశము అంటున్నాము. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' మన జన్మ భూమి జన్మనిచ్చిన తల్లి మనకు స్వర్గము కంటె మించినవి.

(2) శ్రీరాముడు లంకలో ప్రవేశించాడు. యుద్ధము గావించి విజయము సాధించాడు తదుపరి లక్ష్మణుడు ప్రార్థించాడు రాములను. అన్నా! మన యొక్క భారత దేశమును భరతునకు పట్టాభిషేకము కట్టేము. ఎట్లైనా భరతుడు ఇప్పుడు రాజ్యము ఏలుతున్నాడు. నీవు వెళ్ళినా కూడ నీ అతనికి adviserగా వుండవలసినదే గాని నీవు సాక్షాత్తూ రాజుగా వుండటానికి వీలులేదు. ఈ దుర్మార్గుడైన రావణుడు మరణించాడు. కనుక నీవే యీ రాజ్యమునకు రాజుగా వుండి యీ వైభవమును ఆనందముగా ప్రజలకందించమన్నాడు. మన భారతదేశము చాలా బీదదేశము. చూడు ఈ లంక స్వర్గమును కూడా మరిపించేదిగా వుంది. కోట బంగారు కోట. భవనములు చూస్తేనా అంటే ఆకాశమునంటుకుని వున్నాయి. ఇంత శ్రీమంతమైన లంకలోపల శ్రీరామ మూర్తి ప్రభువుగా వుంటుంటే నేను ఎంత ఆనందిస్తాను. చాలా సిరిసంపదలతో తులతూగుతున్నది. ఈ లంకలో వుండిన సంపద భారతదేశములో వెయ్యింట ఒక భాగమైనా లేదు. చాలా అందముగా, ఆనందముగా, అనుకూలముగా, ఐశ్వర్యములో వుండిన యీ లంకకు నా శ్రీరామమూర్తి ప్రభువు కావటము చాలా ఆనందము అన్నాడు. ఈ మాటలను పురస్కరించుకొని విభీషణుడు కూడ ఇంతకంటె మహా భాగ్యమా అని పాదములు పట్టుకొని రాములను ప్రార్థించాడు. అప్పుడు చెప్పాడు 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' ఓ లక్ష్మణా నే పుట్టిన దేశము నా తల్లితో సమానము. దీనికంటె స్వర్గము మరొకటి నాకక్కరలేదు. నా తల్లి కురూపిగా వుంటున్నాదని ఎవరో అందమైన తల్లిని చూచి ఆమె నా తల్లి అని చెప్పుకోటం ఎంత అవివేకము. ఆమె అందముగానే వుండవచ్చును. నా తల్లి కురూపిగా వుంటే వుండవచ్చు. కానీ ఆకురూపియే నా తల్లి. నా తల్లిని ఏనాడు ధిక్కరించను. కనుక యీ లంకలో వుండిన వైభవములు చూచి

ఆ ఆనందము చూచి నీవు మురిసి పోతున్నావు. అందానందములు ఏనాటికైనా నశ్వరములే. అశాశ్వతములు. అన్నీ passing clouds. కదలిపోయే మేఘములు. కనుక నా తల్లి భారత దేశము. ఈ nationality అనే విశ్వాసము రాములు ఎంత చక్కగా నిరూపించాడు.

ఇంకొక దేశమును మనము ధిక్కరించ నక్కరలేదు. నీ దేశమును నీవు ప్రేమించు. అదే విధముగా ఆ దేశీయులు ఆ దేశమును ప్రేమించటంలో తప్పు లేదు. ఎవరి దేశమును వారు విశ్వసించి ఎవరి దేశమును వారు గౌరవించి, ఎవరి దేశమును వారు కాపాడుకున్నారంటే దేశములో అల్లకల్లోలములకు అవకాశమే వుండుండదు. ఎవరి తల్లిని వారు సేవించటములో వారికి అధికారమున్నది. తన తల్లిని తాను ప్రేమిస్తూ పర తల్లిని విమర్శించరాదు. ఎప్పుడు పర తల్లిని విమర్శిస్తావో నీ తల్లిని ఇతరులు విమర్శిస్తారు.

కనుక ఒక్కటి మాత్రము మీరు చక్కగా గుర్తించుకోవాలి. ఊరివారి పిల్లలను నగరివారు కొడితే నగరివారి పిల్లలను నారాయణుడు కొట్టాడు అన్నారు. ఊరివారి పిల్లలను నగరివారు కొట్టారుట. నగరివాడంటే ఆ రాజు. నగరివాని పిల్లలను నారాయణుడు కొట్టాడుట ఇంకొకరిని మనము హింసించినామంటే మనలను హింసించేవారు ఇంకొకరు వుంటారు. కనుక మనము ఇతరులను విమర్శించటానికి ప్రయత్నించామంటే మనలను విమర్శించే వారు ఇంకొకరు వుంటారు. కనుక ఎవరిని మనము విమర్శించరాదు. నీ ఇష్టమైన దానిని నీవు కీర్తించు. నీయొక్క ఆనందమును నీవు అనుభవించు

నిన్నటి దినము చెప్పాను. మోదము, ప్రమోదము అన్నాను. ఈ మోదప్రమోదములకు పూర్వము ప్రియము కూడా వుంటున్నది. ప్రియము, మోదము, ప్రమోదము. ఈ మూడింటి యొక్క తత్వాన్ని మనము గుర్తించాలి. ప్రియమనగా మనకు ఇష్టమైన విషయమును విన్నప్పుడు చాలా ఆనందము వేస్తుంది. ఒక వ్యక్తినో లేక ఒక విషయమునో, ఒక వస్తువునో మన ఇష్టమైన దానిని విన్నప్పుడు చాలా ఆనందము వేస్తుంది. అదే ప్రియము. ఇప్పుడు ఆనందము కలుగుతుంది. ఆనందమునే ప్రియము అన్నారు. ఆ ప్రియమైన దానిని నీవు చూచినప్పుడు అదే మోదముగా మారి పోతుంది. ఆ చూచిన ప్రియమైన వ్యక్తిని నీవు చేరినప్పుడు ప్రమోదముగా మారి పోతుంది. కనుక మొట్టమొదట వినటము, చూడటము తరువాత చేరటము. కాబట్టి వినటం ప్రియము. దానిని చూడటం మోదము. చేరటమే ప్రమోదం. జ్ఞాతుం, ద్రష్టుం, ప్రవేష్టుం అన్నారు. జ్ఞాతుం వినటము. గ్రంథముల ద్వారా లేక పెద్దల

[illegible] లేక ఉపన్యాసముల ద్వారానో మనము మన ఇష్టమైన దానిని చక్కగా శ్రవణము చేశాము. తరువాత 'ద్రష్టం' చూడటం. దేనిని విన్నావో దానిని నీవు చూడటం. తరువాత ప్రవేష్టం. లోపలి చేరిపోటం. అప్పుడు అదే ప్రమోదం. మార్కెట్టు లోపల మంచి పండ్లు వచ్చినాయని విన్నాము. mangoes. ఇష్టమైన రసాలు వచ్చాయని విన్నాము. విన్నంత మాత్రమున కొంచెం తృప్తి కలుగుతుంది. ప్రియ మవుతుంది. నీవు మార్కెట్టుకు వెళ్లినావు. చూచేటప్పటికి ఆనందము కలిగింది. జేబునుండి డబ్బు తీసి పండ్లు తీసుకున్నావు. పండ్లను తీసుకొని రసమును జుర్రుకున్నావు. నీవు వినటం వలన కడుపు నిండ లేదు. చూడటం వలన కడుపు నిండలేదు. అనుభవించినప్పుడే నీ కడుపు నిండింది. అదే ప్రమోదమని. నీకిష్టమైన స్వామి పుట్టపర్తి లోపల లీల చేస్తున్నాడంటే చాలా ఆనందము వేస్తుంది. కాని ఆ స్వామిని చూచితే మరింత ఆనందము వేస్తుంది. స్వామితో నీవు కూడినావంటే ఇంకా ఆనందము వేస్తుంది. ప్రియం, మోదం, ప్రమోదం ఈ మూడింటి యొక్క నిజతత్త్వమును మనం గుర్తించాలి. అదే unity, purity, Divinity. దీనినే You are not one person but three. The one you think you are అదే ప్రియం. The one others think you are that is మోదం. The one you really are, that is ప్రమోదం.

దీనినే బైబిల్ లోపల కూడను I am the messenger of God అన్నాడు నేను భగవంతుని దూతను అన్నాడు. ప్రియంగా వుంటున్నది అతనికి. కొంత కాలము ప్రియమైన దానిని చక్కగా సాధన చేసి చేసి రెండవది I am son of God. అన్నాడు. అనగా అతనితో ఒక relationship పెంచుకొంది. Son of God. అనగా God father, తాను Son. ఈ తండ్రి కొడుకుల యొక్క సంబంధము ఏర్పడి పోయింది. అదే the one others think you are. ఆ తరువాత ఏమి చెప్పాడు I and my father are one అన్నాడు. ఇద్దరు ఏకమై పోయిరి. అదే holy ghost చూశారా అదే వైరాగ్య మనేది. దీనినే Persian language లోపల వుంటున్నది. I am in the light అంటే ఏమి నీవు లైటు లోపల వుంటున్నావు కనుక నీకు స్వాతంత్ర్యము లేదు. నీవు ప్రత్యేకముగా లైటు లోపల ఆగి వుంటున్నావు. కాని నేను లైటులో వున్నాను. ఎక్కడ వున్నాను అని విచారణ చేస్తూ చేస్తూ పోతే ఓహో నేను లైటులో లేను లైటు నాలో వుంది. The light is in me అని చూచుకొని తరువాత లైటు నాలో వున్నదా నేను లైటులో వున్నానా అని రెండింటిని విచారణ చేసిన తరువాత లైటు నాలో లేదు, నేను లైటులో లేను. I am the light అన్నాడు.

703029005

కాదు I am in the light అదే You think you are. The light is in me అదే the one others think you are. I am the light అదే the one you really are. ఇదే భారతీయ సంస్కృతి యందు కూడను ద్వైతము అదివేరు నేను వేరు. This and that అనే difference వుంటున్నది. This and that ఎంత difference వుంటున్నది. This అనేది here, that అనేది far దేనికి దూరంగా వుంది. దేనికి దగ్గర వుంది నీ తత్వము గుర్తించకుండా వుండినంత వరకు this, that అనే అంటాడు. దేనికి దగ్గర, దేనికి దూరం అని విచారణ సల్పినప్పుడు senses కి దగ్గర అది senses దూరం అది.

**1990 ఫిబ్రవరి 3వ తేదీ శనివారం త్రయీబృందావనంలో భగవాన్ బాబావారిచ్చిన దివ్యోపన్యాసం**